పరిశుభ్రతతో ఆరోగ్య జీవనం

ప్రత్యేక పారిశుద్ధ్య పనులు ప్రారంభం


డోర్నకల్: గొల్లచర్లలో పర్యటిస్తున్న తహసీల్దార్ నాగభవాని, తదితరులు


నెల్లికుదురు: ఇనుగుర్తి మండలం చిన్ననాగారంలో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రత్యేక అధికారులు


మరిపెడ రూరల్: తానంచర్ల గ్రామంలో పారిశుద్ధ్యంపై అవగాహన..


కురవి: సీరోలు మండలం కొత్తూరులో..


గూడూరు: భూపతిపేటలో..


పెద్దవంగర: చిట్యాల గ్రామంలో ..


చిన్నగూడూరు: మండల కేంద్రంలో..

డోర్నకల్: మండలంలోని పలుగ్రామాల్లో బుధవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. గ్రామ ప్రత్యేక అధికారులుగా నియమితులైన తహసీల్దార్ నాగభవాని, సీడీపీఓ ఎల్లమ్మ వారికి కేటాయించిన గ్రామాల్లో పర్యటించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రోడ్లను శుభ్రం చేసి గుంతలు పూడ్చారు. శిథిల బావులను, ఇళ్లను పరిశీలించారు. శిథిలమైన ఇళ్లు, బావులను వెంటనే పూడ్చాలని యజమానులను ఆదేశించారు. తాగునీటి సమస్యలను పరిశీలించిన అనంతరం గ్రామసభ నిర్వహించి పారిశుద్ధ్య పనులపై చర్చించారు.

మరిపెడ రూరల్: తానంచర్ల గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుకోవాలని హైస్కూల్ హెచ్ఎం, గ్రామప్రత్యేక అధికారి అనితదేవి అన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా మండలంలోని తానంచర్ల గ్రామస్తులకు బుధవారం అవగాహన కల్పించారు. పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి మౌనిక, శివవర్ధన్ రెడ్డి, రమేష్, అజిత్‌రెడ్డి, రాంరెడ్డి, అమరేందర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, సురేష్, అశోక్ పాల్గొన్నారు.

నెల్లికుదురు: ఈనెల 7నుంచి 15వరకు మండలంలోని వివిధ గ్రామాలల్లో ప్రభుత్వం నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమం బుధవారం ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు వివిధ శాఖల వారితో ర్యాలీలు నిర్వహించి పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

కురవి: సీరోలు మండలం కొత్తూరు(సీ), వస్రాం తండాల్లో గ్రామాల స్పెషల్ అధికారులు ఇస్లావత్ లచ్చిరాం, బానోత్ శంకర్‌నాయక్‌ల ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శులు అశోక్, రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు మల్సూర్, హతిరాం, డీలర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

గూడూరు: మండలంలోని పలు గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులను ప్రత్యేక అధికారులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రోజారాణి, తహసీల్దార్ అశోక్‌కుమార్, కార్యదర్శులు పాల్గొన్నారు.

చిన్నగూడూరు: పారిశుద్ధ్యం పనులపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని ఎంపీఓ యాకయ్య అన్నారు. మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న పాల్గొన్నారు.

పెద్దవంగర: పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యకర జీవనం సాగించవచ్చని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, బొమ్మకలు ప్రత్యేక అధికారి ఎర్రోజు విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రత్యేక పరిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి ఎండీ యాకుబ్, జీపీ కార్యదర్శి రాజు, అంగన్‌వాడీ టీచర్లు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

చెరువులను పరిరక్షించాలి

నెహ్రూసెంటర్: జిల్లాలోని చెరువులు, కుంటలను పరిరక్షించాలని జిల్లా మత్స్యశాఖ అధికారి నాగమణి అన్నారు. మత్స్యశాఖ కార్యాలయంలో డీఎఫ్‌సీఎస్ అడహక్ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చెరువులు, కుంటల పరిరక్షణకు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మత్స్యపారిశ్రామిక సహకార సంఘం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను సభ్యులకు అందజేశారు. ఈ సమావేశంలో అడహక్ కమిటీ చీఫ్ ప్రమోటర్ రమేష్, సభ్యులు వెంకటేశ్వర్లు, అశోక్, మల్లయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాలి

కురవి: మేడారం వెళ్లే భక్తులు ప్లాస్టిక్ వస్తువులు, కవర్లను తీసుకెళ్లవద్దని ఎంపీడీఓ సరస్వతి అన్నారు. బుధవారం మండలంలోని మోద్గులగూడెం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్లాస్టిక్‌ను నివారించి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. మేడారంలో పారిశుద్ధ్యాన్ని కాపాడాలన్నారు. ప్లాస్టిక్‌తో అడవులకు నష్టం వాటిల్లుతుందన్నారు.

గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలి

కేసముద్రం: బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న మోసపూరిత విధానాలను నిరసిస్తూ ఈనెల16న దేశవ్యాప్తంగా చేపట్టే గ్రామీణ బంద్ సమ్మెను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు బుధవారం తెలిపాడు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, పాపారావు, యాకుబ్‌రెడ్డి, నర్సయ్య, సావిత్రి పాల్గొన్నారు.

క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ అర్బన్: 2024–25 విద్యా సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లో రెసిడెన్సియల్, నాన్ రెసిడెన్సియల్ ఒకటో తరగతికి, ఐదో తరగతికి ఇంగ్లిష్ మీడియంలో అర్హులైన ఎస్సీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల జిల్లా అధికారి ఆర్.సన్యాసయ్య బుధవారం తెలిపాడు. ప్రైవేట్ పాఠశాలలో అన్ని వసతులతో కార్పొరేట్ స్థాయిలో విద్యనందిస్తామన్నారు. దరఖాస్తులను కలెక్టర్ కార్యాలయంలో రెండో అంతస్తు రూం నంబర్ 17లో జిల్లా షెడ్యూల్డ్ కులాల కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈనెల 29 వరకే అవకాశం ఉందన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



బయ్యారం: ఈనెల 17న బిహార్ రాజధాని పాట్నాలో నిర్వహించే జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు మండలంలోని నామాలపాడు ఏకలవ్య పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఎంపికయ్యారు. కరీంనగర్‌లో ఈనెల 4నుంచి 6 వరకు జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనపర్చిన తొమ్మిదో తరగతి విద్యార్థినులు మీరాబాయి, కృష్ణకుమారిలు ఎంపికయ్యారు. విద్యార్థినులను బుధవారం ప్రిన్సిపాల్ రవిబాబు, వైస్ ప్రిన్సిపాల్ గీత, పీఈటీ విజయనిర్మల అభినందించారు.

పరీక్ష ఫీజు గడువు పొడిగింపు

గూడూరు/దంతాలపల్లి: ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఇంటర్ 2024 ఏప్రిల్‌లో జరిగే పరీక్షలకు విద్యార్థులు అపరాధ రుసుము లేకుండా ఈనెల 12వ తేదీ వరకు చెల్లించాలని ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ చీర భిక్షపతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపాడు. ఆలస్య రుసుము రూ.25 ఫిబ్రవరి 22వ తేదీ, రూ.50 ఫిబ్రవరి 28 వరకు చెల్లించవచ్చన్నారు.

ఆలయాన్ని అభివృద్ధి చేయాలి



బయ్యారం: మండలంలోని గంధంపల్లి–కొత్తపేట గ్రామంలోని రామాలయాన్ని అభివృద్ధి చేయాలని కోరుతూ బుధవారం వరంగల్‌లోని ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్‌కు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. పురాతనకాలం నాటి రామాలయంను ఎండోమెంట్ పరిధిలోకి తీసుకొని అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య రాసిన వినతిపత్రంను సైతం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు ప్రవీణ్‌నాయక్, రామచంద్రయ్య, సూర్యం, సుధాకర్, కోటేశ్వరరావు, రామ్మూర్తి, బాలరాజు పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా సుందర్‌కుమార్



గార్ల: యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా మాచర్ల సుందర్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఎస్‌కె షరీఫ్‌లను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గార్లలో యూటీఎఫ్ మండల కమిటీ సమావేశంలో సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. ఎన్నికల అబ్జర్వర్లుగా యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మంగయ్య, భద్రునాయక్‌లు వ్యవహరించారు. సంఘం ఉపాధ్యక్షుడిగా తులసీదాస్, స్వర్ణలత, కోశాధికారిగా అబ్దుల్ ఖదీర్, కార్యదర్శులుగా రాము, దేవేందర్, పద్మ, విజయ, సునీత, రాజేశ్వరి, సుశీలను ఎన్నుకున్నారు.

‘భట్టి’ని కలిసిన నాయకుడు



డోర్నకల్: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను బుధవారం డోర్నకల్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు మాదా శ్రీనివాస్ కలిశారు. డిప్యూటీ సీఎం స్వగ్రామం లక్ష్మీపురంలో ఆయనను శ్రీనివాస్ కలిసి డోర్నకల్ మున్సిపాలిటీ అభివృద్ధికి చేయూతనందించాలని విజప్తి చేశాడు.

గ్రంథాలయ సమస్యలపై వినతి

కేసముద్రం: మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయ సమస్యలను తక్షణమే పరిష్కరించాలంటూ మండల కేంద్రంలో తహసీల్దార్ దామోదర్‌కు గ్రంథాలయ అధికారి చారి అభిషేక్ బుధవారం వినతిపత్రాన్ని అందజేశాడు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రంథాలయం కాలక్రమేనా శిథిలావస్థకు చేరుకుందని, దీంతో వర్షాలు కురిసినప్పుడల్లా స్లాబ్ కురుస్తు, బుక్స్ తడుస్తున్నాయన్నారు. ఇట్టి భవనాన్ని వివేకానంద గ్రంథాలయ కమిటీ, జిల్లా గ్రంథాలయ సంస్థకు రిజిస్ట్రేషన్ చేయకపోవడం వలన, ప్రభుత్వం పునర్ నిర్మాణ పనులు చేపట్టలేకపోతుందన్నారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి అశోక్, బాబా పాల్గొన్నారు.

దేశరక్షణలో అగ్నివీరుల పాత్ర కీలకం


కరపత్రాలను అందజేస్తున్న ఆఫీసర్ రాజేష్

మహబూబాబాద్ అర్బన్: దేశ రక్షణలో అగ్నివీరుల పాత్ర కీలకమని 12వ ఎయిర్ మెయిన్ ఎంపికల సీనియర్ నాన్ కమిషన్డ్ ఆఫీసర్ రాజేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం అగ్నివీర్ వాయు ఉద్యోగుల ఎంపికపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా నుంచి అర్హులైన యువకులు అగ్నివీర్ వాయు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు, కరపత్రాలు అందించారు. కార్యక్రమంలో జిల్లా క్రీడల శాఖ అధికారి అనిల్, ప్రిన్సిపాల్ రాజు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, రమారత్నమాల, టీఎస్ కోఆర్డినేటర్ రామ్‌రెడ్డి, అధ్యాపకులు మమత, బొంద్యాలు, వేణుగోపాల్, శశికాంత్ పాల్గొన్నారు.

భార్య మరణం తట్టుకోలేక భర్త మృతి

నర్సింహులపేట: భార్య మరణం తట్టుకోలేక భర్త మృతి చెందిన సంఘటన బుధవారం మండలంలోని జయపురం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మందుల సోమక్క ఐదు రోజుల క్రితం మృతి చెందింది. భార్య చనిపోవడంతో అమె మరణం తట్టుకోలేక మనస్తాపానికి గురైన భర్త మందుల లింగయ్య(70) మృతి చెందాడు. మృతుడికి కుమారుడు, కూతురు ఉన్నారు.

ఆర్థికసాయం

కేసముద్రం: మండల కేంద్రానికి చెందిన పాండు అనే రైల్వే ఉద్యోగి ఇటీవల రైలు కింద పడి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈమేరకు బుధవారం మజ్దూర్ యూనియన్ జోనల్ అధ్యక్షుడు కాల్వ శ్రీనివాస్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, రూ.20వేల ఆర్థికసాయం అందజేశాడు. యుగేందర్‌యాదవ్, ముకుందాం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అవకాశవాదులకు టికెట్ ఇవ్వొద్దు


మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

చిన్నగూడూరు: పార్టీలో నిరంతరం సేవలు చేసే వారికి కాకుండా అవకాశవాదులకు మహబూబాబాద్ పార్లమెంట్ టికెట్ ఇవ్వొద్దని పీసీసీ సభ్యుడు లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బంజార ఆరాధ్య దైవం సేవాలాల్ జయంతి ఉత్సవాలపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేవాలాల్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాన్నారు. మహబూబాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఎంపీగా పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపాడు. కార్యక్రమంలో నాయకులు భీమానాయక్, సేవాలాల్ నాయకులు భాస్కర్, మంగిలాల్ నాయక్, దేవేందర్ నాయక్ పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని జయప్రదం చేయాలి

కురవి: సేవాలాల్ జయంతిని జయప్రదం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకుడు మాలోత్ కిషన్‌నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సంఘం సమావేశం బానోత్ దేవానాయక్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 15నుంచి 20 వరకు తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కిషన్‌నాయక్, చందునాయక్, రమేష్‌నాయక్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి


మాట్లాడుతున్న ఎంపీడీఓ రవీందర్

గార్ల: మండలంలో రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని పంచాయతీల్లో తాగునీటి ఎద్దడి నివారించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. బుధవారం గార్ల మేజర్ గ్రామ పంచాయతీలో పంచాయతీల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, గ్రామస్తులతో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అదే విధంగా గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టి, దోమల నివారణకు ఫాగింగ్ కార్యక్రమం చేపట్టాలని సూచించారు. గ్రామసభలో పీఏసీఎస్ చైర్మన్ దుర్గాప్రసాద్, ఎంపీటీసీ రమేష్, కార్యదర్శి కుమారస్వామి పాల్గొన్నారు.

‘గృహజ్యోతి’ని సద్వినియోగం చేసుకోండి


నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న ఏఈ నవ్య

చిన్నగూడూరు: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గృహజ్యోతి పథకాన్ని అర్హులైన విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని చిన్నగూడూరు ఏఈ నవ్య తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో గృహజ్యోతి నమోదు ప్రక్రియను ఏఈ పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నేడు మండలంలోని చిన్నగూడూరు, జయ్యారం, గుండంరాజుపల్లి గ్రామాల్లో బిల్లింగ్ జరుగుతుందని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం అర్హులైన వారు రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, ప్రజాపాలన రశీదు, ఫోన్ నెంబర్‌ను అందుబాటులో ఉంచుకొని బిల్లింగ్ చేసే సమయంలో నమోదు చేసుకోగలరని తెలిపారు. అందుబాటులో లేనివారు వివరాలను పేపర్ మీద రాసి మీటర్ వద్ద అతికించగలరని తెలిపారు. కార్యక్రమంలో లైన్‌మెన్ వెంకన్న, మీటర్ రీడర్ ప్రశాంత్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్రజా సమస్యలు విస్మరించిన కేంద్రం

డోర్నకల్: ప్రజా, కార్మిక, రైతాంగ సమస్యలను కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. ఈనెల 16న గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మండల కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు మల్లేశం, అశోక్‌కుమార్, దేవేందర్ పాల్గొన్నారు.

క్షమాపణ చెప్పాలి

గార్ల: సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సీఎంకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణగౌడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం గార్ల నెహ్రూసెంటర్‌లో బాల్కసుమన్ చిత్రపటానికి చెప్పుల దండ వేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గుండా వెంకట్‌రెడ్డి, రాముగౌడ్, బి సుందర్, శ్రీనివాస్, రవి, కుమార్‌గౌడ్, ప్రసాద్ పాల్గొన్నారు.

బంజారాలకే ఎంపీ టికెట్ ఇవ్వాలి



గార్ల: మహబూబాబాద్ ఎంపీ టికెట్‌ను బంజారాలకే కేటాయించాలని డాక్టర్ నూనావత్ శంకర్ నాయక్, సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. బుధవారం గార్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ తరపున మహబూబాబాద్ ఎంపీ టికెట్ కోసం ఇటీవల దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గూగులోత్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

మెపా కమిటీ ఎన్నిక

కేసముద్రం: ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్(మెపా) మండల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. సంఘం మండల అధ్యక్షుడిగా కేసముద్రంవిలేజ్‌కి చెందిన నారాబోయిన రమేష్, ప్రధాన కార్యదర్శిగా ధన్నసరి గ్రామానికి చెందిన కొండ సురేష్ ఎన్నికైనట్లు తెలిపాడు.

బీసీల కులగణన కోసం ధర్నా

నెల్లికుదురు: చట్ట సభల్లో బీసీల వాటా కోసం, బీసీల కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపట్టిన మహాధర్నాలో మండలంలోని మునిగలవీడు గ్రామానికి చెందిన తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిగానిక భిక్షపతి గౌడ్, రాష్ట్ర అధక్షుడు మేకపోతుల నరేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

కేసముద్రం: యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని ఎస్సై వంశీధర్ సూచించారు. ఇనుగుర్తి మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో పోలీసుల ఆధ్వర్యంలో యువకులకు మత్తు పదార్థాలు, చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు సత్యనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

నివాళి

మహబూబాబాద్ అర్బన్: రమాబాయి అంబేడ్కర్ జయంతి వేడుకలు మానుకోట జిల్లా కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. రమాబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి ప్రభాకర్, హెచ్ఎం బానోత్ కిషన్ నాయక్, జిల్లా అధ్యక్షుడు వీరస్వామి, శ్రీనివాస్, నీలయ్య, పాల్గొన్నారు.

ఘనంగా గుడిమెలిగె



గూడూరు: మండలంలోని బ్రాహ్మణపల్లి సమీప పాకాలవాగు ఒడ్డున గబ్బిలాలమడుగు, జగన్నాయకులగూడెం శివారు దామరవంచ సమీప మానుకోట ఎన్‌హెచ్ రోడ్డు పక్కన వట్టివాగు చింతలగట్టు సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద బుధవారం గుడిమెలిగె కార్యక్రమం చేపట్టారు. నిర్వాహకులు అర్రెం వీరస్వామి, కొట్టెం కృష్ణ, దారం సిద్ధు, పూజారులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

నెహ్రూసెంటర్: ఆర్‌బీఎస్‌కే ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుమార్, ఉపాధ్యక్షులుగా ప్రియాంక, సంజీవ్‌నాయక్, అక్షిత, ప్రధాన కార్యదర్శిగా శివరాం, సహాయ కార్యదర్శిగా సౌజన్య, శ్రీజ, లావణ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా అశోక్, రఘునాథ్, కోశాధికారిగా సాయిలక్ష్మి, సభ్యులుగా సౌమ్యకుమారి, రేణుక శ్రీలక్ష్మి, భవానిసుందర్‌లాల్ ఎన్నికయ్యారు.

స్వయం పాలన దినోత్సవం



తొర్రూరు రూరల్: మండలంలోని కంఠాయపాలెం గ్రామ ప్రాథమిక పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం జనుగ జయప్రద, ఉపాధ్యాయులు తిరుమలేష్, నాగరాజు, శ్రీనివాస్, పవన్‌కుమార్, శార్వరిదేవి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం..

పెద్దవంగర: కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలకు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అండగా ఉంటారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారు వెంకన్న, దంతాలపల్లి రవి అన్నారు. మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన దంతాలపల్లి శంకరయ్య హైదరాబాద్‌లో ప్రమాదవశాత్తు ఇటీవల మృతి చెందాడు. ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. రూ.3వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో యాకయ్య, వెంకన్న, శ్రీనివాస్, వెంకన్న, శివరాత్రి సంపత్, ప్రశాంత్, రవి, శ్రీను, వెంకటనర్సు, వెంకన్నలు పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ

దంతాలపల్లి: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సేను రాజేష్ తండ్రి భిక్షమయ్య జ్ఞాపకార్థం బుధవారం దివ్యాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశాడు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఉమేష్, భిక్షం, నరేష్, మధు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ


మహబూబాబాద్ రూరల్: పరామర్శిస్తున్న శంకర్‌నాయక్

కేసముద్రం: మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన బత్తిని బుచ్చయ్య, బండారు జనార్దన్, సత్తయ్య ఇటీవల మృతి చెందగా, ఆవుల మల్లయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ బాధిత కుటుంబాలను బుధవారం పరామర్శించాడు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విలేకరి సత్యనారాయణను పరామర్శించాడు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, నీలం దుర్గేష్, మండల అధ్యక్షుడు ఎండి.నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శ్రీరామోజు మహేశ్వరాచారి, కొండ్రెడ్డి రవీందర్‌రెడ్డి, వీరునాయక్ ఉన్నారు.

గూడూరు: మండలంలోని చిన్న ఎల్లాపురం శివారు హేముతండాలో పలు బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ బుధవారం పరామర్శించాడు. అనంతరం ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి, నూకల సురేందర్, వాంకుడోతు కతార్‌సింగ్, భూక్య సురేష్, కాల్సాని వేణుమాధవ్‌రెడ్డి పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని మొట్లతండా మాజీ సర్పంచ్ బానోత్ సుమన్ మాతృమూర్తి పద్మ ఇటీవల మృతిచెందగా మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించాడు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నాయిని రంజిత్, తేళ్ల శ్రీనివాస్, లూనావత్ అశోక్, నర్సింగ వెంకన్న, ముత్యాల వెంకన్న, కృష్ణ ఉన్నారు.

రెండు ఇళ్లలో చోరీ


అయ్యగారిపల్లిలో విచారణ చేస్తున్న డీఎస్పీ సత్యనారాయణ, సీఐ, ఎస్సై

కురవి: కురవి, సీరోలు పోలీస్‌స్టేషన్ పరిధిలోని రెండు గ్రామాల్లో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. వివరాలు.. సీరోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని మోద్గులగూడెం గ్రామంలోని కుంచం ఉప్పలయ్య అనే వ్యక్తి ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి ఇంట్లో ఉన్న ఐదు తులాల బంగారు ఆభరణాలు, రూ.1.80లక్షల నగదును చోరీకి పాల్పడి ఎత్తుకెళ్లారు. బాధితుడు ఉప్పలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీరోలు ఎస్సై విజయ్‌రాం కుమార్, సీఐ రాజు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపాడు. అలాగే కురవి పోలీస్ స్టేషన్ పరిధిలోని అయ్యగారిపల్లి గ్రామంలో ఉస్తం సత్యనారాయణ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి ఇంట్లో ఉన్న తులం బంగారు ఆభరణం, రూ.8వేల నగదు దోచుకెళ్లారు. విషయం తెలుసుకున్న కురవి ఎస్సై గోపి, సీఐ రమేష్, డీఎస్పీ సత్యనారాయణలు పరిశీలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోపి తెలిపాడు.

ట్రస్టు సేవలు ఆదర్శనీయం


చీరలు పంపిణీ చేస్తున్న ట్రస్టు సభ్యులు

పెద్దవంగర: ఝాన్సీ రాజేందర్‌రెడ్డి చారిటబుల్ ట్రస్టు సేవలు ఆదర్శనీయమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, విజయ్‌పాల్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో ఝాన్సీ రాజేందర్‌రెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మహిళలకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బండారు వెంకన్న, దంతాలపల్లి ఉపేందర్, రవి, సోమ రాజశేఖర్, మురళి, పాడిశెట్టి సైదులు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.